# "లేఅవుట్" లకు అనుమతులు తప్పని సరి : గుడా చైర్మెన్ - గన్ని కృష్ణ

రాజమహేంద్రవరం ,సెప్టెంబర్17 : గుడా పరిధిలో లేఅవుట్ లకు తప్పనిసరిగా అనుమతులు పొందాలని గుడా చైర్మెన్ గన్ని కృష్ణ పేర్కొన్నారు .సోమవారం రాజమహేంద్రవరం గుడా జోనల్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం నందు ఆయన మాట్లాడుతూ అనుమతులు లేని లేఅవుట్ లు వెయ్యటం వలన కొనుగోలు దారులు చాలా నష్ట పోతున్నారని స్థలాలు కొనుగోలు చేసివారు ముందుగా నిర్ధారణ చేసుకోవాలని ఆయన సూచించారు .దవలేస్వరం ,అనపర్తి ,కత్తిపూడి ప్రాంతాలలో అనుమతి లేకుండా లేఅవుట్ లు వెయ్యటం జరిగిందని వాటిని అదుపు చేయగలిగామని ఆయన అన్నారు .రాష్ట్రంలో కొత్తగా రాజమహేంద్రవరం ,నెల్లూరు, కర్నూలు ,అనంతపురం ,మచిలీపట్నంలలో గుడా లాంటి సంస్థలు ఏర్పాటు చెయ్యటం జరిగిందని ఆయన తెలిపారు .తూర్పు గోదావరి జిల్లాలో గుడా 2,350 చ.కి.మీ .పరిధిలోకి వస్తుందని ఆయన తెలిపారు .

గుడాకు మాస్టర్ ప్లాన్ తయారు చెయ్యటం జరుగుతుందని "లీ అసోసియేషన్" వార్కి మాస్టర్ ప్లాన్ తయారికి అనుమతి ఇవ్వటం జరిగిందని ,త్వరలో పూర్తి స్థాయి మాస్టర్ ప్లాన్ గుడాకి వస్తుందని ఆయన తెలిపారు . కంబాల చెరువు అబివృద్ధికి గుడా తరుపున నిధులను కేటాయించటం జరిగిందని ఆయన తెలిపారు . కంబాల చెరువు ప్రాంతంలో స్వర్గీయ బాలయోగి విగ్రహాన్ని ఏర్పాటు చెయ్యుటకు అన్ని చర్యలు తీసుకొంటున్నామని తెలిపారు .హేవ్ లాక్ బ్రిడ్జి అబివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చిస్తామని ఆయన అన్నారు. శ్యామలాంబ గుడి దగ్గరలో ఒక షెల్టర్ నిర్మించేందుకు 10 లక్షల రూపాయలు గుడా తరపున కేటాయింపు చెయ్యటం జరిగిందని ,అదేవిధంగా లాలాచెరువు సెంటర్ అబివృద్ధికి సంస్థ నుండి 5 లక్షల నిధులను కేటాయించటం జరిగిందని తెలిపారు .రాజమహేంద్రవరం నకు అవుటర్ రింగ్ రోడ్ అవసరం ఉందని దీనిపై ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజలతో చర్చించవలసిన అవసరం ఉందని తెలిపారు .పెరుగుతున్న ట్రాఫిక్ ను దృష్టిలో ఉంచుకొని మోరంపూడి వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణానికి సత్వరం చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరగలమని గన్ని కృష్ణ పాత్రికేయులకు తెలిపారు .సమావేశంలో డిప్యూటి మేయర్ వాసిరెడ్డి రాంబాబు ,బూర దుర్గాంజనేయులు , మళ్ళా నాగలక్ష్మి ,కొమ్మ శ్రీనివాసరావు ,మాజీ కార్పొరేటర్ రెడ్డి మణేస్వరరావు తదితరులు పాల్గొన్నారు .